రోడ్డు విస్తరణ ఎప్పుడో ?

- ముస్తాబాద్ – దుబ్బాక రోడ్డు విస్తరణకు కలగని మోక్షం
- ప్రమాదకరంగా సింగిల్‌లైన్ రోడ్డు
- మలుపులు, గుంతలతో వాహనదారుల ఇక్కట్లు


సింగిల్ లైన్‌గా ముస్తాబాద్ - దుబ్బాక రోడ్డు

ముస్తాబాద్: ముస్తాబాద్–దుబ్బాక అంతర్ జిల్లా రోడ్డు విస్తరణ పనులకు గ్రహణం వీడడం లేదు. ఏళ్లుగా ఈ రహదారిని విస్తరించాలన్న రెండు జిల్లాల ప్రజల కల నేరవేరడం లేదు. ఇప్పటికీ ముస్తాబాద్–దుబ్బాక ఆర్‌అండ్‌బీ రోడ్డు సింగిల్‌లైన్ రోడ్డుగానే ఉంది. రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల ప్రజలు ఈ రహదారి గుండానే ప్రయాణిస్తుంటారు. ముఖ్యంగా దుబ్బాక నుంచి ముస్తాబాద్, సిరిసిల్లకు పెద్దఎత్తున ప్రయాణికులు వెళ్తుంటారు. ముస్తాబాద్ శివారుతో పాటు మద్దికుంట శివారులో ఎన్నో మలుపులతో రహదారి ప్రమాదకరంగా ఉంది. ముఖ్యంగా మద్దికుంట, మోహినికుంట వద్ద రోడ్డు కయ్యలు కొట్టుకుపోయి ఉంది.

ప్రమాదకరంగా రోడ్డు

ముస్తాబాద్ – మోహినికుంట వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా రోడ్డు ఉంది. మోహినికుంట నుంచి దుబ్బాక వరకు ఉన్న సింగిల్‌లైన్ రోడ్డును ఏడాది క్రితమే డబుల్‌రోడ్డుగా మార్చారు. పనులు సైతం పూర్తయ్యాయి. కేవలం ముస్తాబాద్ నుంచి మోహినికుంట వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డు విస్తరణకు నోచుకోలేదు. మద్దికుంట, ముస్తాబాద్ శివారులో సింగిల్‌లైన్ రోడ్డు కయ్యలు కొట్టుకుపోయింది. నిత్యం ఈరోడ్డుగుండా ప్రమాదాలుజరుగుతున్నాయి.

నిధులు మంజూరయ్యేనా..

మాజీ మంత్రి కేటీఆర్ ఎన్నికలకు ముందు ముస్తాబాద్–మోహినికుంట రోడ్డు విస్తరణ పనులకు రూ.24 కోట్లు మంజూరు చేశారు. అప్పుడే ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభించలేదు. కాంట్రాక్టర్ కూడా పనులను రద్దు చేసుకోవడంతో పరిస్థితి మొదటికొచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులకు నిధులు మంజూరు చేయించాలని ముస్తాబాద్, దుబ్బాక మండలాల ప్రజలు కోరుతున్నారు.

తప్పని తిప్పలు

ముస్తాబాద్ పట్టణం నుంచి దుబ్బాక వెళ్లే రోడ్డు ఇరుకుగా మారింది. రోడ్డు విస్తరణ పనులు చేపడుతారని, కనీసం గుంతలు కూడా పూడ్చడంలేదు. మరోవైపు దుమ్ము, ధూళితో ఈ రహదారి వెంట ఉన్న దుకాణాదారులు, గృహ యజమానులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా జెడ్పీ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలలు ఈ రహదారిలో ఉండడంతో దుమ్ముతో విద్యార్థులు తిప్పలు పడుతున్నారు. మరోవైపు రోడ్డు ఇరుకుగా మారడంతో వాహనాలు నడపడం కూడా కొన్నిసార్లు ఇబ్బంది పడుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



ముస్తాబాద్ నుంచి మోహినికుంట వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. గత ప్రభుత్వం మంజూరు చేసినా పనులు ప్రారంభం కాలేదు. ముస్తాబాద్ పట్టణంలో రోడ్డు విస్తరణ లేక, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. – శీలం స్వామి, ముస్తాబాద్

డబుల్ రోడ్డుగా మార్చాలి



ఎన్నో ఏళ్లుగా ముస్తాబాద్, దుబ్బాక రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతోమంది మృత్యువాత పడ్డారు. డబుల్ రోడ్డుగా మారితే రెండు జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అధికారులు స్పందించాలి. – విశ్వనాథ్, ఆవునూర్

మరమ్మతులు చేపడుతాం

ముస్తాబాద్ నుంచి మోహినికుంట వరకు రోడ్డు విస్తరణ ప్రతిపాదనలు లేవు. ఈ రోడ్డులో గుంతలు ఉంటే మరమ్మతులు చేపడుతాం. కొత్త రహదారుల ప్రతిపాదనలు తయారు చేయలేదు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం.
– శాంతయ్య, డీఈఈ ఆర్‌అండ్‌బీ

పాత్రికేయుల సమస్యలు పరిష్కరిస్తాం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: పాత్రికేయుల సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే– హెచ్ 143 మూడు జిల్లాల మహాసభల పోస్టర్‌ను ఆయన నివాసంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్‌పాషా, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీలతో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లాయక్‌పాషా మాట్లాడుతూ ఈనెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కల్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. పాత్రికేయులు రేగుల రాంప్రసాద్, కొలిపాక నర్సయ్య, మల్లికార్జున్, కనకారెడ్డి, భాస్కర్‌రెడ్డి, జిల్లా రమేశ్, మహమ్మద్ అజీమ్, షేక్ రియాజ్, దేవరాజు, బుర్ల సందీప్, ప్రదీప్, దుర్గం పరశురాం, రవీందర్, ప్రవీణ్, సయ్యద్ ఫహద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి


వేములవాడ అర్బన్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


రుద్రంగి: పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వేములవాడఅర్బన్: పట్టణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జింక శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెయ్యి – లక్ష డప్పులు మహాప్రదర్శన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో ఈ నెల 7న జరిగే సభకు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. నాయకులు అవునూరి ప్రభాకర్, ఖానాపురం లక్ష్మణ్, భిక్షపతి, రాకేశ్, అనంద్, మహేందర్, మనోజ్ తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: ఎస్సీ, ఏబీసీడీ వర్గీకరణ జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు అన్నారు. ఈనెల 7న జరిగే వెయ్యి గొంతులు,– లక్ష డప్పుల కార్యక్రమ పోస్టర్లను మండలకేంద్రంలో ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మాదిగలు కోల్పోయారన్నారు. కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు. మాజీ సర్పంచ్ నల్లనర్సయ్య, మల్లయ్య, ముక్క మల్లయ్య, నాగరాజు, మోహన్, బుచ్చయ్య, ప్రశాంత్, భిక్షపతి, దేవయ్య, దుర్గయ్య, శ్రీనివాస్, కృష్ణ, హరిప్రసాద్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: ఈనెల 7న చలో గొంతుకల వెయ్యి గొంతులు– లక్ష డప్పుల కార్యక్రమానికి కు మాదిగలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మండల ఎమార్పీఎస్ అధ్యక్షుడు దయ్యాల నారాయణ కోరారు. ఆదివారం ఆయన నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి సిద్దాపల్లి మురళి, ఉపాధ్యక్షుడు సింగారపు గంగారాజం, తర్రె లింగం, కార్యదర్శులు శంకర్, దాసరి గంగరాజం, దయ్యాల పెద్దులు, కట్కూరి దాసు, నాయకులు పాల్గొన్నారు.

చందుర్తి: మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తర్రె శంకరయ్య ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. వెయ్యి గొంతులు – లక్ష డప్పులు ప్రదర్శన కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాదిగలు తరలిరావాలని కోరారు. ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్, లింగంపల్లి బాబు, గసికంటి ప్రభాకర్, మాజీ సర్పంచ్‌లు కొమ్ము రమేశ్, దుమ్ము అంజయ్య, మండల ఉపాధ్యక్షులు మల్యాల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం వెయ్యి గొంతులు – లక్ష డప్పులు కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మందరాజు, పట్నం మహేందర్, కాసుపాక సురేశ్, రాగటి దేవదాసు, పసుల వెంకటి, కాసుపాక శంకర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా డివైడర్

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం కొడుముంజ శివారులోని కరీంనగర్ – సిరిసిల్ల ప్రధాన రహదారిపై డివైడర్ ప్రారంభంలోనే ప్రమాదకరంగా ఉంది. డివైడర్ ప్రారంభం, చివరి దశలో రేడియం స్టిక్కర్ లేకపోవడంతో రాత్రిపూట కనిపించక వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. అధికారులు డివైడర్ చివరగా రేడియం స్టిక్కర్ బోర్డును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నియామకం

సిరిసిల్ల: కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలిగా వెలుముల స్వరూపారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోడం అరుణను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు నియమించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రం వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్రం నిర్వహణకు సహకరిస్తున్న రాష్ట్ర మున్నూరు కాపులకు వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూరగాయల మల్లేశం, కొమురయ్య, నర్సయ్య, నర్సయ్య, చింతపంటి భూమయ్య, ఎల్లయ్య, కటకం పెంటయ్య, ఈసంవెల్లి వెంకటేశ్వర్లు, బండి కుమారస్వామి, బొమ్మ రాధా కృష్ణ, కొండ కనుకయ్య, కొండ నర్సయ్య, మారం కుమార్, నామాల పోచెట్టి తదితరులు పాల్గొన్నారు.


పరారీలో పీఎంపీ

- వివరాలు సేకరించిన వైద్యాధికారులు


బాధితురాలి నుంచి వివరాలు సేకరిస్తున్న వైద్య అధికారులు

రుద్రంగి: 'సాక్షి'లో ఆదివారం ప్రచురితమైన ఇష్టారీతిన వైద్యం..ప్రాణాలతో చెలగాటం' కథనానికి జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించారు. చందుర్తి పీహెచ్‌సీ వైద్య బృందం ఆదివారం రుద్రంగిలోని పీఎంపీ క్లినిక్‌ను తనిఖీ చేసేందుకు రాగా.. విషయం తెలుసుకున్న సదరు పీఎంపీ తాళం వేసి పరారయ్యారు. దీంతో వైద్యబృందం బాధిత కుటుంబాన్ని కలిసి వివరాలు సేకరించారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	01	448
పార్వతీపురం స్పెషల్	02	672
పార్వతీపురం సాధారణ	01	336

– వేములవాడ

క్లుప్తంగా

నియామక పత్రాలు అందజేత


నియామకపత్రాలు అందజేస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని 28 గ్రామాల్లో జాతీయ బీసీ యువజన సంఘం గ్రామశాఖ అధ్యక్షులను ఆదివారం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా గ్రామాలవారీగా వారికి నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి గౌరవాధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్, యువజన సంఘం అధ్యక్షుడు గణాధి కిషన్, మండల కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

సంఘం ఎన్నికల్లో ఐక్యత చాటాలి



ఎల్లారెడ్డిపేట: జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికల్లో అందరూ ఐక్యత చాటాలని, రెడ్డిల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే వారిని ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలని మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల గెలుపునకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పనిచేసే వారికే పట్టం కట్టాలని కోరారు. సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలి


మాట్లాడుతున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

వీర్నపల్లి: విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. మండలకేంద్రంలోని సెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వన్‌పల్లి, రంగంపేట, గర్జనపల్లిలో శిథిలమైన పోల్స్ తొలగిస్తామన్నారు. ఇంతకుముందు రూ.6నుంచి 7 కోట్ల వరకు బకాయి వసూలయ్యేవని, ఇప్పుడు ప్రజల సహకారంతో 16 నుంచి 18 కోట్ల వరకు బకాయిలు వసూలవుతున్నట్లు తెలిపారు. సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సెస్ డైరెక్టర్ సుధాకర్, అంజిరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, నాయకులు అందె సుభాష్ ఉన్నారు.

వృద్ధాశ్రమం సందర్శన


వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం పెడుతున్న విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ఆదివారం గంభీరావుపేటలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. విద్యార్థులు తమ డబ్బులతో ఆశ్రమంలోని వృద్ధులకు భోజనం పెట్టించారు. వృద్ధులతో కలిసి భోజనం చేశారు. వారితో ఆడి, పాడి ఉల్లాసంగా గడిపారు. వారి బాగోగులు తెలుసుకుని మనోధైర్యం కల్పించారు. స్కూల్ కరస్పాండెంట్ లతీఫ్, ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, డైరెక్టర్ ఆశ్రఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

7న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

ఇల్లంతకుంట: ఇల్లంతకుంటలోని వైశ్యభవన్‌లో ఈనెల 7న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చేస్తున్నట్టు నిజామాబాద్ చైర్‌పర్సన్ ఈ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాల్లోని విద్యుత్ వినియోగదారులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు

ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్‌లో ట్రాక్టర్‌ను అజాగ్రత్తగా నడిపి ఇద్దరిని గాయపరిచిన డ్రైవర్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. గతనెల 24న ముస్తాబాద్ మండలం ఆవునూరుకు చెందిన ఎలు సాని సురేష్, నర్సయ్యలు బైక్‌పై సిరిసిల్ల నుంచి వస్తుండగా వెంకటాపూర్ వద్ద రాచర్లబొప్పాపూర్‌కు చెందిన బత్తుల సింహాద్రి ట్రాక్టర్‌తో అతివేగంగా ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడ్డ సురేష్, నర్సయ్యను ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల కుటుంబసభ్యుల ఫిర్యాదుతో ట్రా క్టర్ డ్రైవర్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి నుంచి కొత్తపేట, మాన్వాడ, మల్లాపూర్ గ్రామాలకు వెళ్లే డబుల్ రోడ్డులో కొత్తపేట గ్రామ హనుమాన్ ఆలయ పరిసరాల్లో గుంత పడింది. వాహనాల లోడ్‌తో రోడ్డుపై ఉన్న గుంత కుంగుతోంది. దీంతో వాహనదారులు వేగంగా వెళితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వెంటనే గుంతను పూడ్చాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : శాంతయ్య
ఆర్‌అండ్‌బీ, డీఈఈ, వేములవాడ, సెల్ నంబర్: 9440818424

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2004–2005లో పదో తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరికొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమకు పాఠాలు బోధించిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తాళ్లపల్లిలో 2003–2004లో 5వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు పద్మాకర్, సత్తయ్య, తిరుపతి, రమేశ్‌తోపాటు అంగన్‌వాడీ టీచర్లు మమత, స్వప్న సన్మానించారు. పూర్వ విద్యార్థులు, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ లీల,తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి


సిరిసిల్ల : శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు


ముస్తాబాద్ : గూడెంలో పరీక్షలు చేస్తున్న సిబ్బంది

సిరిసిల్ల: ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యసూత్రాలను పాటించాలని అర్బన్ బ్యాంకు చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ అన్నా రు. పట్టణంలోని జయప్రకాశ్‌నగర్‌లో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రేనే హాస్పిటల్ సౌజన్యంతో నేతకార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేత కార్మికులు మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి మూడునెలలకోసారి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నం చందర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం హెల్పింగ్ హార్ట్స్ సంస్థ నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైద్యశిబిరంలో 150 మంది కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ అలువాల ఈశ్వర్, సంస్థ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ దాసరి తిరుమల, మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్, మాజీ కౌన్సిలర్ ఆడెపు చంద్రకళ, స్థానికులు సిబ్బంది పాల్గొన్నార

వైద్యులు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి


ముస్తాబాద్: వైద్యులు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ఐఎంఏ జిల్లా మాజీ అధ్యక్షుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ చింతోజు శంకర్ అన్నారు. మండలంలోని గూడెంలో పీపుల్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. 1150 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ శంకర్ మాట్లాడుతూ రూ.2లక్షల విలువైన మందులను రోగులకు అందించినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, మానేరు స్వచ్ఛంద సంస్థ చైర్మన్ భాస్కర్, ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, వైస్‌చైర్మన్ రాం రెడ్డి, మాజీ చైర్మన్ అంజన్‌రావు, ఎల్లాగౌడ్, గజ్జెల రాజు, గుండెల్లి శ్రీను, దీటి నర్సింలు, శ్రీధర్, గిరి, విష్ణు, బాలయ్య, రమణ, వైద్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా లక్ష్మణ్


లక్ష్మణ్

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా చిప్పలపల్లికి చెందిన మాచెట్టి లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వాసవి భవన్‌లో ఎన్నికలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా కూర సంతోష్, ఉపాధ్యక్షులుగా గండె చంద్రం, బండారి సత్తయ్య, ఉప్పల చంద్రం, కోశాధికారులుగా కొండాపూరం శ్రీనివాస్, కార్యదర్శులుగా నగేశ్, ర మేశ్, శ్రీకాంత్, భాస్కర్, భద్రయ్య ఎన్నికయ్యారు.

అనారోగ్యంతో మహిళ మృతి


భాగ్యమ్మ (ఫైల్)

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌కు చెందిన డిష్ కిష్టయ్య భార్య భాగ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందింది. ఆమెకు కూతురు, ఇద్దరు కుమారులున్నారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్స య్య, టీఎస్జీవో జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నూతన కార్యవర్గం

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీ గంగాభవాని ఆలయంలో ఆదివారం మండల గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇటికల పోచయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఇటుకల శ్రీనివాస్, కోశాధికారిగా ఇటుకల దేవరాజు, కార్యవర్గ సభ్యులుగా ఇటికల రాజు, నరేందర్, అశోక్, మల్లేశం, మహేందర్, రవి, శంకర్, రమేశ్, రాజనర్సు ఏకగ్రీవమయ్యారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

కోనరావుపేట: విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. మండలంలోని మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్, సూపర్‌వైజర్ రషీద్, ఎంఎల్‌హెచ్‌పీ అరుణ్, చందు, ఏఎన్‌ఎం జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.